# శ్రీ మహిషాసుర మర్దినీ స్తోత్రము

'మహిషాసుర మర్దినీ స్తోత్రము' అను నామమున ప్రసిద్ధిలోనున్న ఈ శ్రీదేవీ స్తోత్రము రాగయుక్తముగపాడుకూనుటకునులయబద్ధముగచదువుకొనుటకునుచాలఅనుకూలముగ ఉండుటచే ఎల్లవారికినిప్రీతిపాత్రముగ నున్నది. అనేక స్తోత్రములవలనే ఇదియు శ్రీ శంకరాచార్య విరచితము అని వాడుక. దీనిని శ్రీదేవీ భక్తులు వినియోగించుకొని శ్రీదేవ్యనుగ్రహ పాత్రులు అగుదురు గాక.

మహిషాసురమర్దినీ స్తోత్రమ్

శ్లో॥ అయిగిరినందిని నందితమేదిని విశ్వవినోదిని నందినుతే
గిరివర వింధ్య శిరోధినివాసిని విష్ణువిలాసిని జిష్ణునుతే ।
భగవతి హేశితి కంఠకుటుంబిని భూరికుటుంబిని భూరికృతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ పర్వతపుత్రీ ! భూలోక జనులకు సంతోషింపజేయుదాన ! నందునిచే స్తుతింపబడుదాన ! వింధ్యపర్వత నివాసిని ! విష్ణుమాయ ! శివపత్నీ !బహుకుటుంబినీ ! మహిషాసురమర్దినీ !అందమైన కొప్పుకల్గిన పార్వతీ ! జయజయ.

శ్లో॥ సురవరవర్షిణి దుర్ధరధర్షిణి దుర్ముఖమర్షిణి హర్షరతే
త్రిభువనపోషిణి శంకరతోషిణి కిల్బిషమోషిణి మోహరతే ।
దనుజనిరోషిణి దితిసుతరోషిణి దుర్మదశోషిణి సింధునుతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ దేవతలకు వరములు ఇచ్చుదాన !దుష్టులను బెదరించుదాన ! ఎంతటి వీరులను ఓడించుదాన !ఆనందరూపిణి !త్రిలోకపోషిణి శివుని సంతోషపరచుదాన ! పాప హారిణి !రాక్షస నాశిని !అహంకారనాశిని !సకల నదులచే స్తుతించబడు మహిషాసురమర్దినీ! జయజయ.

శ్లో॥ అయి జగదంబ మదంబ కదంబ వనప్రియవాసిని హాసరతే
శిఖరిశిరోమణితుంగహిమాలయశృంగనిజాలయమధ్యగతే ।
మధుమధురే మధుకైటభగంజిని కైటభభంజిని రాసరతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ జగన్మాత !నాతల్లి! కదంబ వనవాసిని ! హిమాలయ పర్వత శిఖరమధ్యవాసినీ ! మధురూపిణీ! మధుకైటభనాశినీ!రాసక్రీడ పరా ! జయ జయ.

# శ్రీ మహిషాసుర మర్దినీ స్తోత్రము

శ్లో॥ అయి శతఖండ విఖండితరుండ వితుండితశుండ గజాధిపతే
రిపుగజగండ విదారణదండ పరాక్రమ శుండమృగాధిపతే ।
నిజభుజదండ నిపాతితచండ విపాతితముండ భటాధిపతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ శుంభాది రాక్షసులతో యుద్ధమున వారి గజసేనను వందలకొలది ఖండములుగ ఖండించిన దాన! శత్రువుల చెక్కిలిని చీల్చు పరాక్రమముగల సింహమును ఆరోహించు దాన!నీ భుజదండములతో ముండాసుర భటులను పడగొట్టినదాన ! జయ జయ.

శ్లో॥ అయి రణదుర్మద శత్రువధోదితదుర్ధర నిర్జరశక్తిభృతే
చతురవిచార ధురీణమహాశివ దుతకృత ప్రమథాధిపతే ।
దురితదురీహ దురాశయదుర్మతిదానవ దూతకృతాంతమతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ దుర్మదులైన శత్రువులను వధించుటకు పూను బుద్ధిశాలియగు శివుని దూతగ చేసుకొనినదాన దుర్బుద్ధులైన
దానవులరాయబారులకుయముడుగాపనిచేయుగొప్పబుద్ధిగలదాన! మహిషాసురమర్దినీ జయ జయ.

శ్లో॥ అయి శరణాగత వైరివధూవర వీరవరాభయదాయికరే
త్రిభువనమస్తక శూలవిరోధి శిరోధికృతామలశూలకరే ।
దుమిదుమితార దుందుభినాదమహోముఖరీకృత తిగ్మకరే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ శరణాగతులైన శత్రువులకును, వారి పత్నులకును అభయమిచ్చు హస్తములు కలదాన ! మూడులోకముల వారి తలలపై శూలములవలె ఉన్న శత్రువుల తలలనుచీల్చు శూలము కలదాన ! దుందుభినాదముతో మారుమ్రోగు సూర్య మండలము కలదాన ! జయ జయ.

శ్లో॥ అయి నిజహుంకృతిమాత్రనిరాకృతధూమ్రవిలోచన ధూమ్రశతే
సమర విశోషిత శోణిత బీజసముద్భవశోణిత బీజలతే ।
శివ శివ శుంభనశుంభ మహాహవతర్పిత భూతపిశాచరతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

# శ్రీ మహిషాసుర మర్దినీ స్తోత్రము

తా॥ తన ఊంఖారముతో ధూమ్రలోచనుడు మొదలగు రాక్షసులను నిరాకరించి తరిమినదానా!రక్తబీజాసురునిరక్తమునుయుద్ధములోఎండింపజేసినదానా!శుభనిశుంభులతో యుద్ధమున చచ్చిన వీరులతో భూత పిశాచములను సంతోష పెట్టిన దానా! జయజయ.

శ్లో॥ ధనురసుషఙ్గరణక్షణసంగపరిస్ఫురదఙ్గనటత్కటకే
కనక పిశఙ్గపృషత్క నిషఙ్గరసద్భటశృఙ్గహతావటుకే ।
కృతచతురఙ్గబలక్షితిరఙ్గఘటద్బహురఙ్గరటద్బటుకే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ వింటిని ఎక్కుపెట్టు కదలికల క్షణములో కదలుచూ మెరయు చేతి కడియములు కలదానా ! బంగారు వలె పచ్చని పిడులుగల బాణములతో శత్రువుల శిరోభాగములు త్రుంచి వారిని చంపినదాన ! రాక్షసులతో యుద్ధములో యుద్ధరంగమున మిగుల గర్జన ధ్వనులు చేయు వటుకభైరవులు కలదాన ! జయ జయ.

శ్లో॥ సురలలనాతతథేయిత థేయితథాభినయో త్తమనృత్యరతే
హాసవిలాసహులాసమయి ప్రణతార్తజనేమిత ప్రేమభరే ।
ధిమికిటధిక్కటధిక్కటధిమిధ్వని ఘోరమృదంగనినాదలతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ దేవస్త్రీలు చేయు ఉత్తమ నృత్యముతో సంతోషించుదాన !హాసవిలాసముతో నిండినదాన ! నిన్ను నమస్కరించిన ఆర్తజనులయందలి ప్రేమతో నిండినదాన ! మృదంగ ముల ధిమి ధిమి నాదమాధుర్యమునందు ఆసక్తి కలదాన జయ జయ.

శ్లో॥ జయ జయ జప్యజయే జయశబ్దపరస్తుతి తత్పరవిశ్వనుతే
ఝుణఝుణఝింఝిమిఝింకృతనూపురశింజిత మోహితభూతపతే
నటితనటార్ధనటీనటనాయక నాటిత నాట్యసుగానరతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ జయ శబ్దములు పలుకుచూ నిన్ను స్తుతించువారి స్తోత్రములను అందుకొనుదానా! నీ అందెల ఝుణఝుణ ధ్వనులతో నీ పతియగు శివుని మోహింప చేయుదాన ! తాండవ నటనము చేయు నటరాజుకే నాట్యం చేయించబడిననటుల నాట్యంతోను ఆ సమయము యందలి పాటలతోను ఆనందించుదాన !జయ జయ.

# శ్రీ మహిషాసుర మర్దినీ స్తోత్రము

శ్లో॥ అయిసుమనస్సుమనస్సు మనస్సుమనోహర కాంతియుతే
శ్రితరజనీ రజనీరజనీరజనీ రజనీకరవక్త్రవృతే ।
సునయనవిభ్రమరభ్రమరభ్రమరభ్రమరభ్రమరాధిపతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥దేవతలమనస్సులకునుఆనందముకల్గించుకల్పవృక్షపుష్పకాంతివలె మనోహరమైన కాంతికలదాన!చంద్రునివంటి ముఖము కలదాన! కన్నుల విలాసమునకు మోహపడి చుట్టునూ తిరుగుచుండు తుమ్మెదలు కల అందమైన కన్నులు కలదాన ! జయ జయ.

శ్లో॥ సహితమహాహవమల్లమ తల్లికమల్లితరల్లకమల్లరతే
విరచితల్లిక పల్లికమల్లికఝిల్లిక ఝిల్లికవర్గవృతే ।
సితకృతపుల్లసముల్లసితారుణ తల్లజపల్లవసల్లలితే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥మహాయుద్ధమునందునిపుణులైనమల్లురమల్లయుద్ధముచూచుచు సంతోషించుదాన !చక్కగాచిగిర్చినఎర్రనిచిగురుటాకులవన్నెవలె మనోహరమైనవన్నెకలదానాజయ జయ.

శ్లో॥ అవిరలగండ గలన్మదమేదురమత్త మతఙ్గజరాజపతే
త్రిభువనభూషణ భూతకలానిధిరూప పయోనిధి రాజసుతే ।
అయి సుదతీజనలాలసమాన సమోహనమన్మథరాజసుతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥నిరంతరముగస్రవించుచుండుమదముతోనిండినఏనుగులకుస్వామినీ!లోకత్రయమునకు అలంకారముగ వుండు చంద్రునివంటి రూపముకల లక్ష్మీచే స్తుతించబడుదాన ! సకల స్త్రీ జనుల మనస్సులను మోహపరచు మన్మథునిచే పొగడబడుదాన ! జయ జయ.

శ్లో॥ కమలదలామల కోమలకాంతికలాకలితామలభాలలతే
సకలవిలాసకలా నిలయక్రమ కేలిచలత్కలహంసకులే ।
అలికుల సంకులకువలయమండలమౌలిమిలద్వకులాలికులే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ తామరపూరేకుల వలె కోమలమైన కాంతికల నుదురు కలదాన ! సకల విలాస కళలతో నిండిన కదలికతో నడచు హంసవలె నడచుదాన ! తుమ్మెదలతో నిండిన కలువపూలతో అలంకరించబడిన శిరస్సునందలి పొగడ పూలపై మూగిన తుమ్మెదలు కలదాన ! జయ జయ.

# శ్రీ మహిషాసుర మర్దినీ స్తోత్రము

శ్లో॥ కరమురళీరవ వీజితకూజిత లజ్జిత కోకిల మంజునుతే
మిలితపులింద మనోహర గుంజితరంజిత శైలనికుంజగతే ।
నిజగుణ భూతమహాశబరీగణ సద్గుణసంభృతకేళితలే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ చేతియందలిమురళీధ్వనివిని సిగ్గుపడుకోకిలలు కలదాన! శబరస్త్రీల మనోహరగాన ధ్వనులతో అందమైన కొండలయందలి పొదరిళ్లలో సంచరించుదాన ! నీ గుణములకు ఆకర్షింపబడిన శబరస్త్రీల సద్గుణములకు మెచ్చి క్రీడించుదాన ! జయ జయ.

శ్లో॥ కటితటపీతదుకూల విచిత్రమయూఖ తిరస్కృత చంద్రరుచే
ప్రణతసురాసుర మౌళిమణిస్ఫురదంశుల సన్నఖచంద్రరుచే ।
జితకనకాచల మౌళిపదోర్జిత నిర్జరకుంజరకుంభకుచే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ కటిస్థానమందలి సన్నని పీతాంబరపు కాంతులచే చంద్రకాంతిని తిరస్కరించుదాన ! నిన్ను నమస్కరించు దేవతల కిరీట మణి కాంతులతో ప్రకాశించు కాలిగోళ్ళు కలదాన! మేరు పర్వతపు శిఖరమునందు సంచరించు దేవతల గజముల కుంభస్థలములను పోలు స్తనములు కలదాన ! జయ జయ.

శ్లో॥ విజిత సహస్రకరైక సహస్రకరైకసహస్రకరైకనుతే
కృతసురతారక సంగర తారకసంగరతారక సూనునుతే ।
సురథసమాధిసమాన సమాధిసమాధిసమాధిసుజాతరతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥కార్తవీర్యునిజయించినపరశురామునిచేసూర్యుడుమొదలగువారిచే స్తుతించబడుదాన ! యుద్ధమునందు తారకాసురుని జయించిన కుమారునిచే స్తుతించబడుదాన ! యోగుల సమాధియందు సాక్షాత్కరించి ఆనందించుదాన ! జయ జయ.

శ్లో॥ పదకమలం కరుణానిలయే పరిపస్యతి యోనుదినం న శివే
అయి కమలే కమలానిలయే కమలానిలయః స కథం సు భవేత్।
తవ పదమేవ పరం పద మిత్యనుశీలయతో మమకిం న శివే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

# శ్రీ మహిషాసుర మర్దినీ స్తోత్రము

తా॥ ఓ శివా!దయాళు ! లక్ష్మీరూప ! అనుదినమును నిన్ను సేవించువారు లక్ష్మికి ఆధార స్థానము కాకుండునా? నిన్నే సేవించుచు నీ పాదములే మోక్ష స్థానము అని భావించి ఉపాసించు నాకు మరియే శుభములు కలగకుండును. జయ జయ.

శ్లో॥ కనకలసత్కల సింధుజలై రనుసించినుతే గుణరఙ్గభువం
భజతి స కిం న శచీకుచకుంభతటీ పరిరంభసుఖానుభవమ్ ।
తవ చరణం శరణం కరవాణి నతామరవాణి నివాసి శివే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ బంగారు కలశములతో నదీజలములతో నీ గుణములు అను రంగస్థలమును తడుపువాడు శచీదేవిచే ఆలింగనము అందుకొను ఇంద్రుడు కాకుండునా? ఓ శివపత్నీ ! నమస్క రించు దేవతల వాక్కులను అందుకొనుదాన నీ పాదములనే నేను శరణుజొచ్చుచున్నాను. జయ జయ.

శ్లో॥ తవ విమలేన్దుకలం వదనేన్దు మలం సకలం నను కూలయతే
కిము పురుహూతపురీందు ముఖీసుముఖీభిరసౌ విముఖీక్రియతే ।
మమ తు మతం శివనామధనే భవతీ కృపయా కిముత క్రియతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యకపర్దిని శైలసుతే.

తా॥ నిర్మలమైన చంద్రునిపోలు నీ ముఖమును సమగ్రముగా ఉపాసించువాడు ఎవ్వడును ఎన్నడును ఇంద్రలోకపు అప్సర స్త్రీల విముఖత్వమును అనుభవించడు. శివనామమునే ధనముగా భావించు తల్లీ! నీ దయయే నాకు లభించినప్పుడు నేను సాధించవలసినది మరి ఏముండును? జయ జయ.

శ్లో॥ అయి మయి దీనదయాలుతయా కృపయైవ త్వయా భవితవ్యముమే
అయి జగతో జననీ కృపయాసి యథాసి తథానుమితాసి రతే ।
య దుచిత మత్ర భవ త్యురరీకురుతా దురుతాప మపాకురుతే
జయ జయ హే మహిషాసురమర్దిని రమ్యక పర్దిని శైలసుతే !

తా॥ నీవు దీనులయందు దయగలదానవు, నీవు నా యందు ఎల్లప్పుడును దయతోనే ఉండవలయును. నీవు ఎల్లరకు మాతవు కదా అని ఇదివరకు ఊహించితిని. ఇప్పుడు నాకు అట్లే కనపడుచున్నావు. తల్లి తన పుత్రుల తాపములను తొలగించును కదా ! నీవును నన్ను నీ పుత్రునిగా అంగీకరించుము. నా విషయమున ఎట్లు చేయుట తగునో అట్లు చేయుము ప్రార్థించుచున్నాను.